# చెక్

కొండుభట్ల రామచంద్రమూర్తి

చెక్!

రఘురామ్ నిర్లిప్తంగా బోర్డువైపు చూస్తూ ఉండిపోయాడు.

చెక్ చెప్పగానే కంగారు పడతాడనుకున్న మిత్రుడు మౌనంగా ఉండటం, బోర్డుకేసి కానీ తనవైపు కానీ చూడకుండా ఎటో దూరంగా శూన్యంలోకి చూస్తూ మౌనంగా ఏదో ఆలోచనలో మునిగినట్టు ఉండటం ప్రసాదరావును ఆశ్చర్యపరచింది. ఎప్పుడూ నిండుగా నవ్వుతూ, చమత్కార బాణాలు సంధిస్తూ సరదాగా ఉండే రఘురామ్‌ను ఇంతటి గంభీర ముద్రలో చూడలేక పోయాడు. నిజానికి చెక్ చెప్పే అవకాశం రఘురామ్‌కే ముందు వచ్చింది. కానీ చెక్ చెప్పలేదు. గమనించలేదేమో అనుకున్నాడు ప్రసాదరావు.

రఘురామ్ దృష్టి యాంత్రికంగా చెస్ బోర్డుపైకి మళ్ళింది. అదే ఆలోచన. ఏదో తెలియదు. ఎత్తు గురించి ఆలోచిస్తున్నాడో, మరేదైనా గొడవో తెలియక ప్రసాదరావు అయోమయంలో కొట్టుకుంటున్నాడు.

అయిదు నిమిషాలు ఊరుకొని అడిగాడు ప్రసాదరావు: 'ఇక పప్పులుడికి నట్టేనా?'

రఘురామ్ ఒక సుదీర్ఘమైన నిట్టూర్పు విడిచి, చేతులెత్తేసి, 'ఆహా. ఉడికినట్టే అనుకో' అన్నాడు.

'ఈ రోజు ఎందుకో నీ మూడ్ సరిగా ఉన్నట్టు లేదు. ఆటమీద దృష్టి లేదు. ఇందాక చెక్ చెప్పే అవకాశం వచ్చినా చెప్పలేదు. ఎందుకని?'

'చెప్పి ఏం లాభం?'

'గెలిచేవాడివిగా!'

'చెక్ చెప్పగానే గెలుస్తానా? నువ్వు తప్పించుకోని మళ్ళీ చెక్ చెప్పవా?'

'నువ్వు మనస్ఫూర్తిగా ఆడితే చెక్ చెప్పనిస్తావా?'

ఉద్యోగంలో టెన్షన్ పెరిగింది. ఎటు చూసినా గొడవలే. మొన్నటిదాకా సాగిన ధర్నాలూ, ప్రదర్శనలూ, పోలీసు కాల్పులూ వెంటాడుతున్నాయి.

రఘురామ్‌ను వేధిస్తున్న విషయం ఏమిటో ప్రసాదరావు ఊహించకపోలేదు.

'నిజంగానే ప్రజలకు అన్యాయం జరిగిందంటావా? ముందుముందు మరింత ఘోరంగా తయారవుతుందా పరిస్థితి? అశోక్‌రావు, ప్రవుల్ కిద్వాయ్ చెబుతున్నంత దారుణంగా ఉంటుందా నిజంగా?' భయంభయంగా అడిగాడు ప్రసాదరావు.

రఘురామ్ సమాధానం చెప్పలేదు. సమాధానం తెలుసు. కానీ ఏమని చెప్పగలడు?

'మీరు నిజంగా కన్విన్స్ అయ్యాకనే విద్యుత్ సంస్కరణలు అమలు జరుపుతున్నారా లేక ఒక అధికారిగా విద్యుక్త ధర్మం చేస్తున్నానని సరిపెట్టుకుంటున్నారా?' అని ఒక జర్నలిస్టు మిత్రుడు నాలుగురోజుల క్రితం సూటిగా అడిగిన ప్రశ్న రఘురామ్‌ను నిద్రపోనివ్వడంలేదు. ఆ ప్రశ్న గుర్తొచ్చినప్పుడు మనసు వికలమైపోతుంది. ప్రసాదరావు ప్రశ్నకు సమాధానం చెప్పాలనే ఉంది. కానీ చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటి? అతణ్ణి రెచ్చగొట్టినట్టు అవుతుందేమో! ప్రభుత్వ సీనియర్ అధికారిగా తన కర్తవ్యం ఏమిటి? ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రాజకీయ నాయకత్వం ఆదేశించినట్టు చేయడమా? ప్రజలకు ఏది మేలో ఆ పని చేయడమా? లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ చెప్పినట్టు 'ఆత్మప్రబోధం' వినాలా లేక సర్వీస్ మాన్యువల్‌ను పాటించాలా?...

'సరే. నువ్వీలోకంలో లేవు. ఇక వెళదాం' అంటూ లేచాడు ప్రసాదరావు.

'ఆడింది ఒక ఆటే అయినా బాగా పొద్దుపోయింది. పది కావస్తోంది' అనుకున్నాడు వాచ్ చూసుకుంటూ.

అప్పుడే లేచాడెందుకు. ఎందుకలా ఉన్నావని అడిగినవాడు తన సమాధా... నం వినాలిగ... దా. తనలో... సుడులు తిరిగే వ్యథనంతా వెళ్లగక్కేవాడినికదా. అలాగైనా కొంత ఉపశమనం. కానీ తను ఏం చెబుతాడో ఊహించగలడు కనుక ప్రసాదరావు భయపడి ఉంటాడు. నిజాలను ఎదుర్కోవాలంటే గుండె దిటవు కావాలి. వాడికి తన మనసు తెలుసు... తన నైజం తెలుసు. తన ఆవేదన తెలుసు. అందుకే తన సమాధానం వినలేక వెళ్ళిపోతున్నాడు.

రఘురామ్, ప్రసాదరావు ఇద్దరూ విద్యుత్ బోర్డులో ఉన్నతాధికారులు. ఇప్పుడు రఘురామ్ ట్రాన్స్‌కోలో ఉన్నాడు. ప్రసాదరావు జెన్‌కోలో ఉన్నాడు. ఆఫీసు పని పూర్తి కాగానే ఆఫీసర్స్ క్లబ్‌లో కాసేపు చెస్ ఆడుకొని ఇంటికి వెళ్ళడం ఇద్దరికీ అలవాటు. ఆడుకుంటూ మనసులోని భావాలను పంచుకుంటారు. కష్టం సుఖం చెప్పుకుంటారు. దాదాపు పదేళ్ళుగా చెస్ వారిద్దరి స్నేహానికీ వారధి. ఇద్దరికీ సిన్సియర్, ఆనెస్ట్ ఆఫీసర్లని పేరు. ఇద్దరూ ముక్కుసూటి మనుషులు. సమర్థులుగా పేరు తెచ్చుకున్నారు. ప్రభుత్వంలో పని చేస్తూ ఇన్నేళ్ళు పరిశుభ్రంగా ఉండటం విశేషం. ప్రసాదరావు కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతాడు. ఎలా జరగాలో అలా జరుగుతుందంటాడు. రఘురామ్ అన్నీ మనసుకు పట్టించుకుంటాడు. బాగా సెన్సిటివ్. ఎవరికి అన్యాయం జరిగినా విలవిల లాడిపోతాడు.

క్లబ్‌నుంచి బయటకు వచ్చి పార్కింగ్ వైపు నడుస్తూ 'ప్రతి విషయాన్నీ అంత సీరియస్‌గా తీసుకోకు. మన పని మనం నిజాయతీగా చేస్తూ పోతే సరిపోతుంది. అంతకు మించి మనం చేయగలిగింది మాత్రం ఏముంది? అన్నీ మనసుకు పట్టించుకుంటే ఆరోగ్యం పాడవుతుంది. బి.పి., షుగర్ వగైరా వచ్చేది ఈ ఏజ్‌లోనే. అన్నిటికీ వర్రీ కాకు. జాగ్రత్తగా ఉండాలి' అంటూ మిత్రుడికి హితవు చెప్పాడు ప్రసాదరావు.

రఘురామ్ కారు స్టార్ట్ చేశాడు. డ్రైవర్‌ను పంపించివేశాడు. డ్యూటీ అవర్స్ అయిన తర్వాత డ్రైవర్‌ని అట్టే పెట్టుకోవడం, ఇంటిపనులు చేయించుకోవడం అతడికి అలవాటు లేదు. రఘురామ్ ఆలోచనలు తెగడం లేదు. ఇన్నేళ్ళ సర్వీసులో తనని ఏదీ ఇంతగా చికాకుపెట్టలేదు. నిజాయతీపరుడనే పేరుండటం వల్లనే తాను ఇంత మథనపడుతున్నాడా? కేవలం పేరు కోసమేనా? లోపల ఏం లేదా?

బషీర్‌బాగ్ చౌరాస్తా దగ్గర యథావిధిగా లైట్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. ఫ్లై ఓవర్ సమీపించే వరకు కారు వేగం తగ్గింది. ఆలోచనల





...సోఫాలో కూలబడి 'బ్లాక్ మండే' కేసెట్ తీశాడు. విసిఆర్‌లో అమర్చి ఆన్ చేశాడు. తిరిగి అవే దృశ్యాలు. తెలిసిన ముఖాలు. హింసాకాండ. మనసును కలచివేసే సన్నివేశాలు...

వేగం తగ్గలేదు. ఆ రోజు ఆ నిరసన ప్రదర్శన. ఛలో అసెంబ్లీ. జనాగ్రహం. పోలీసు కాల్పులు. అక్కడికక్కడే నేలరాలిన యువకుడు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యాలు. అన్నీ రఘురామ్ మదిలో మెదిలి కలవరం కలిగించాయి. ఆ నాటి ఆవేశం ఏమయింది? ఆ యువకుల త్యాగాలు ఏమైనాయి? అంతటితో ఆగిపోయిందా? వారి జీవితాలకు సంబంధించిన వ్యవహారమేనా? ప్రజాబాహుళ్యానికి పట్టదా? అసలు ఈ సంస్కరణల పర్యవసానం ఏమిటో సాధారణ ప్రజలకు తెలుసా? తెలిసినా ఏమీ పట్టకుండా ఉన్నారా?

** ** **

రఘురామ్‌కు తెలియకుండానే కారు ఇల్లు చేరింది. పార్క్ చేసి కాలింగ్ బెల్ నొక్కాడు.

కస్తూరి తలుపు తీసింది. ఎంత ఆలస్యంగా వచ్చినా సరే ఆమె భోజనం చేయకుండా ఎదురు చూస్తుంది. ఆమె బాగా చదువుకున్నది. ఆధునిక భావాలు ఉన్నాయి. కానీ సెంటిమెంట్లూ లేకపోలేదు. భర్త అంటే ప్రేమానురాగాలతో పాటు ఆరాధనాభావం కూడా ఉంది. ఆయన నిప్పులాంటి మనిషని కించిత్ గర్వం కూడా.

భోజనం చేస్తుంటే అకస్మాత్తుగా గుర్తొచ్చినట్టు, 'అన్నట్టు మీ చెల్లెలు ఫోన్ చేసింది ఇందాక. మీరు మామూలుగా వచ్చే టైంకే చేసింది. మీరు రాకపోవడంతో నాతోనే అన్ని విషయాలూ మాట్లాడింది. వచ్చేనెల మీ మేనకోడలు పెళ్ళట. స్టేట్స్‌లోనే. మనం రాకపోతే ఆ పిల్ల పెళ్ళి చేసుకోనంటోందట...' చెప్పిందామె.

రఘురామ్ మాట్లాడలేదు.

'ఇంతకీ వింటున్నారా. నేను వాగడమేనా? ఏమైంది మీకు? మనిషిక్కడ మనసెక్కడో... వారంరోజుల నుంచీ చూస్తున్నాను. అదే పరధ్యానం. ఏదో పోగొట్టుకున్నట్టు. అంతా బాగానే ఉన్నాంగా...ఏమిటో...' కస్తూరి విసుక్కుంది.

రఘురామ్ ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు. 'ఏసీ... డాలీ పెళ్ళి కుదిరిందన్నమాట. ఏ ఊరి సంబంధం?'

'పెళ్ళికొడుకులు ఇక ఏ ఊళ్ళో మిగిలారని. అందరూ అమెరికా చేరుకున్నారు కదా. అక్కడి సంబంధమేనట. మన వాళ్ళే. న్యూజెర్సీలో సెటిలయ్యారుట. మనం వారం రోజులు ముందు వెడితే చూడాల్సిన ప్రాంతాలన్నీ చూసి పెళ్ళికూడా చూసుకొని యూరప్ మీదుగా వచ్చేద్దాం'.

'అమ్మో. నాకెక్కడ కుదురుతుంది! ఇన్ని గొడవలు పెట్టుకొని నేనెలా వస్తాను. పోనీ నిన్ను పంపుతాను. వెళ్ళిరాగలవా?'

'గొడవలున్నాయి కనుకనే వెళ్దామంటున్నాను. నెలరోజులు హాయిగా తిరిగొస్తే మీకీ చికాకులు తగ్గుతాయేమో! నా మాట కాదనకండి... లేకపోతే మీరు పెద్ద ఆఫీసర్ కదా. ఏదైనా సెమినారనో, ట్రైనింగనో స్టేట్స్‌కి విజిట్ ప్లాన్ చేసుకోవచ్చు కదా. మొన్న ఐఏఎస్ ఆఫీసర్ ఒకాయన మీ ఆఫీసులో చేరగానే ఆఫీసు ఖర్చుతో ట్రైనింగ్ కోసం అమెరికా వెళ్ళలేదా? మనం నెల రోజులకోసం వెళ్ళలేమా?'

'కస్తూరీ డియర్! నీకు ఆఫీసు విషయాలు చాలా తెలుస్తున్నాయి ఈ మధ్య. నాకీ గొడవలు ఎలాగూ తప్పవు. నువ్వు కూడా ఆఫీసు సంగతులు మనసుకు పట్టించుకొని బీపీ తెచ్చుకోవద్దని చాలాసార్లు చెప్పాను' అంటూ చేతులు కడిగేసుకొని గదిలోకి వెళ్ళిపోతున్న భర్తను వింతగా చూసింది కస్తూరి. టేబిల్ సర్దడంలో మునిగిపోయింది.

నిద్రపట్టడం లేదు రఘురామ్‌కి. ఆమె నిద్రపోతోంది బహుశా అమెరికా కలలు కంటూ. ఎన్ని భంగిమలు మార్చి నిద్రలోకి జారుకోవడానికి ప్రయత్నించినా అతడి వల్ల కాలేదు. లేచి హాల్‌లోకి వచ్చాడు. పుస్తకాల అరలో దాచిన ఆగస్టు 29 వ తేదీ వార్తా పత్రిక తీశాడు. ఆరోజు నుంచీ ఆ పత్రిక బీరువాలోనే ఉంది. రోజూ బయటకు తీసి ఒక్కసారైనా చూడకుండా అతడు ఉండలేకపోతున్నాడు. ఎవరూ చూడ కుండా ఆ పత్రికను తాను చూడాలి. ఎమోషన్స్‌ను దాచుకోవడం కంటే దౌర్భాగ్యం మరోటి ఉంటుందా? లాఠీ చార్జి. వాటర్ కేనన్‌లు. రాళ్ళు విసురుతున్న ప్రదర్శకులు. పోలీసు కాల్పుల దృశ్యాలు. రక్తపు మడుగులు. హాహాకారాలు... సోఫాలో కూలబడి 'బ్లాక్ మండే' కేసెట్ తీశాడు. విసిఆర్‌లో అమర్చి ఆన్ చేశాడు. తిరిగి అవే దృశ్యాలు. తెలిసిన ముఖాలు. హింసాకాండ. మనసును కలచివేసే సన్నివేశాలు...

వాల్యూమ్ ఎంత తగ్గించి పెట్టినా ఎలా కనిపెట్టిందో ఏమో కస్తూరి లేచి వచ్చింది 'నిద్రపట్టడం లేదా' అంటూ. టీవీ చూసి మళ్ళీ ఆ కేసెట్ ఎందుకంట అర్ధరాత్రి మద్దెల దరువన్నట్టు'.

'ఇది మద్దెల దరువా? నీకు తమాషాగా ఉందా?'

'వాళ్ళంతే అంటారు. కానీ మరో మార్గం లేదనడం కరెక్టు కాదు. విద్యుత్ బోర్డును విభజించి, ఆస్తులన్నీ ప్రైవేటు పరం చేసి, ప్రైవేటు పెట్టుబడిదారులను నెత్తికెక్కించుకొని ఊరేగనక్కరలేదు. పాత బోర్డునే సంస్కరించి సత్ఫలితాలు సాధించవచ్చు. ఇది ఫ్రాన్స్‌లో విజయవంతంగా జరుగుతోంది...'

రఘురామ్ స్వరంలో వినిపించిన తీవ్రత కస్తూరికి దిగ్భ్రాంతి కలిగించింది.

'ఛ..ఛ.. ఏదో సామెత కోసం అన్నాను కానీ నాకు మాత్రం బాధగా లేదా? ఎన్నిసార్లు మనం ఆ విషయం మాట్లాడుకోలేదని... అయినా మీరొక్కరూ ఆవేశపడితే ఏం ప్రయోజనం? తల నొప్పిగా ఉందా? ఏమిటలా ఉన్నారు?...' కస్తూరికి దిగులు పట్టుకుంది. 'ఈ మనిషి చేతికొస్తారా? ఏమయిందీయనకు'?

'ప్రజలని మోసం చేస్తున్నాం కస్తూరీ'

'మనమా? మీరా? ఇంత సిన్సియర్ ఆఫీసర్. ప్రజలకోసమే కదా ఇంత కష్టపడి పనిచేస్తున్నారు! వారికోసమే కదా ఇంత వేదన చెందుతున్నారు! మీరు బాగా పని చేస్తున్నారనేగా ముఖ్యమంత్రిగారు కూడా మెచ్చుకొని మీకీ కొత్త బాధ్యతలు అప్పగించారు?'

'చార్జీలు పెరిగితే ప్రజలు ప్రొటెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో అభ్యంతరకరం కాదు కదా? కాల్పులెందుకు మరి?'

'బాగుంది. నేనేం చెప్పను. ఈ ప్రశ్న మీ సి.ఎం.గారిని అడక్కపోయారా?' అని నవ్వులోకి తేల్చాలని ప్రయత్నించింది. కస్తూరి.

'నవ్వులు కాదు కస్తూరీ. ప్రజల ప్రాణాలు పోతుంటే అంత తేలిగ్గా ఎలా తీసుకోగలుగుతున్నావ్?'

'మీరూ సీరియస్‌గా ఉండి నేనూ సీరియస్ అవుతే ఎలాగండీ. అందుకనే వాతావరణాన్ని తేలికపరచాలని... అయినా, చార్జీలు పెంచక గత్యంతరం లేదని అంటున్నారు కదండీ?

'ఎవరన్నారామాట?'

'అదేమిటీ. అసెంబ్లీలో మీ సి.ఎం.గారూ, విద్యుత్ మంత్రీ, ఇతర మంత్రులూ అందరూ అదే పాట కదా?'

'వాళ్ళంతే అంటారు. కానీ మరో మార్గం లేదనడం కరెక్టు కాదు. విద్యుత్ బోర్డును విభజించి, ఆస్తులన్నీ ప్రైవేటు పరం చేసి, ప్రైవేటు పెట్టుబడిదారులను నెత్తికెక్కించుకొని ఊరేగనక్కరలేదు. పాత బోర్డునే సంస్కరించి సత్ఫలితాలు సాధించవచ్చు. ఇది ఫ్రాన్స్‌లో విజయవంతంగా జరుగుతోంది. ఈ సంస్కరణలు ఎక్కడా అనుకున్నవి సాధించలేదు. వరల్డ్ బ్యాంకు లోను తీసుకొని బాగుపడిన దేశం లేదు...'

రఘురామ్ ఆవేశంగా చెప్పుకుపోతుంటే కస్తూరి ఒళ్ళో దిండుపెట్టుకొని, దానిపై రెండు మోచేతులూ ఆన్చి, రెండు అరచేతుల్లో మొహం పెట్టుకొని ప్రతి అక్షరం అపురూపంగా విన్నది. గంట తర్వాత రఘురామ్ మాట్లాడటం ఆపాడు.

ఏదో అర్థమైనట్టు తల ఊపుతూ కస్తూరి 'అదన్నమాట రాజకీయం. అందుకే మీ సీఎంగారిని రాజకీయ ధురంధరుడంటారు. మీరు అబద్ధాలు చెప్పరనీ, నిజాయతీగల ఆఫీసరనే అభిప్రాయం ప్రజలలో బలంగా ఉంది. చార్జీలు పెంచక తప్పదనీ, సంస్కరణలు అమలు చేయడం వల్ల నాలుగైదు సంవత్సరాలలో చార్జీలు తగ్గిపోతాయనీ, అంతా హాయిగా ఉంటుందనీ మీ చేత చెప్పించి ప్రజలను నమ్మించడం కోసం మిమ్మల్ని ఈ డిపార్టుమెంటుకు మార్చారన్నమాట. మీరు మాత్రం ఏం చేయగలరు? సొంత అభిప్రాయాలు ఏమైనా గవర్నమెంటు ఆఫీసర్లు కనుక ప్రభుత్వ విధానాలను సమర్థించక తప్పదు కదా!'

